# అంబరాన్నంటిన ఆవిర్భావ వేడుకలు


ఖమ్మంమయూరిసెంటర్: ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో.. ఆవిర్భావ వేడుకలు

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాల ఆధ్వర్యాన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘ బాధ్యులు, నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర సాధనలో ప్రాణాలర్పించిన అమరులను స్మరించుకున్నారు. మహాత్మాగాంధీ, నెహ్రూ వంటి జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు చోట్ల తెలంగాణ ఉద్యమకారులను సన్మానించారు.

– సాక్షి నెట్‌వర్క్


కూసుమంచి: మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో.. జెండా ఎగురవేస్తున్న నాయకుడు రాయల నాగేశ్వరరావు


ఖమ్మం సహకారనగర్: టీజీఓ కార్యాలయంలో..


ఖమ్మం సహకారనగర్: అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు


ఖమ్మం సహకారనగర్: టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో..


ఖమ్మంస్పోర్ట్స్: సర్దార్‌పటేల్ స్టేడియంలో జెండాకు వందనం చేస్తున్న డీవైఎస్ఓ సునీల్‌కుమార్‌రెడ్డి


తిరుమలాయపాలెం: సీహెచ్‌సీలో జెండాకు వందనం చేస్తున్న డాక్టర్ కృపాఉషశ్రీ


కామేపల్లి: ఆవిర్భావ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు


ఖమ్మంవ్యవసాయం: విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో ఉత్తమ అధికారులుగా ఎంపికైన వారితో ఎస్ఈ సురేందర్, జిల్లా అధికారులు


ఖమ్మంవైద్యవిభాగం: మెడికల్ కళాశాలలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు


రఘునాథపాలెం: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీపీ గౌరి, ఎంపీడీఓ అశోక్, అధికారులు


ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ కార్యాలయంలో సెల్యూట్ చేస్తున్న మేయర్ నీరజ, కమిషనర్ ఆదర్శ్ సురభి


ఖమ్మం మామిళ్లగూడెం: 26వ డివిజన్‌లో తెలంగాణ ఉద్యమకారుడు గుర్రాల నాగేందర్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు


ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రిన్సిపాల్ జకీరుల్లా, తదితరులు


తిరుమలాయపాలెం: తహసీల్‌లో జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ పీవీ రామకృష్ణ


నేలకొండపల్లిలో ఉద్యమకారులను సన్మానిస్తున్న భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ప్రతినిధులు


ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో..

# తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్సే..


ఖమ్మంవన్‌టౌన్: జాతీయ జెండా ఎగురవేస్తున్న రఘురాంరెడ్డి

ఖమ్మంవన్‌టౌన్: తెలంగాణ ఇచ్చింది.. తెచ్చింది కాంగ్రెస్సేనని ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో జాతీయజెండాను ఎగురవేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే ప్రజల కలలు సాకారమవుతాయని అన్నారు. ఈ వేడుకలలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఎండీ ముస్తఫా, కొంగర జ్యోతిర్మయి, టీపీసీసీ సభ్యుడు ధరావత్ రాంమూర్తినాయక్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల పాత్ర మరువలేనిది


ఖమ్మంవన్‌టౌన్: వేడుకలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు

ఖమ్మంవన్‌టౌన్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో అమరులు, ఉద్యకారుల పాత్ర మరువలేనిదని వక్తలు అన్నారు. ఆదివారం వీడీవోస్ కాలనీలోని మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో తొలిదశ ఉద్యమకారులచే జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులైన ఆర్వపల్లి విద్యాసాగర్‌రావు, గులాం జాఫర్, సుధాకర్, పాదిల వెంకటేశ్వర్లు, గట్టు రామ్మోహన్, కూతురు వీరన్న, అన్నబత్తుల అజయ్, జహీర్ అలీలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పోరాడుదాం


ఖమ్మంమయూరిసెంటర్: మాట్లాడుతున్న గోకినేపల్లి వెంకటేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్: ఏ ఆకాంక్షల కోసం ఆరు దశాబ్దాల పాటు పోరాడి తెలంగాణ సాధించుకున్నామో రాష్ట్రంలో వాటిని సంపూర్ణ చేయడం కోసం ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఉద్యమించాల్సిన కర్తవ్యం మిగిలి ఉందని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యాన ఖమ్మంలోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు తెలంగాణ స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలలో ఉద్యమకారులకు ప్రాధాన్యతను ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, జి.రామయ్య, సీవై పుల్లయ్య, అర్జున్‌రావు, ఆవుల అశోక్, మంగతాయి, కె.శ్రీను, సురేష్, భరత్, సత్తార్, నరసింహారావు, వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి


ప్రెస్‌క్లబ్‌లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


ఖమ్మం మామిళ్లగూడెం: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో జాతీయ పతాకాన్ని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ ఆవిష్కరించాక వారు మాట్లాడారు. గత ప్రభుత్వం మాదిరి కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరారు. తరువాత అమరవీరుల స్థూపం వద్ద ర్యాలీగా వెళ్లి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చక్రవర్తి, సత్యనారాయణ, ఉపేందర్, అమరవరపు కోటేశ్వరావు, రాంబాబు, గోపి, జగదీష్, అశోక్, ఈశ్వరి, భారతి, తిరుపతిరావు, సంతోష్, ఎం.కోటేశ్వరావు, శ్రీనివాస్, బండికుమార్, కృష్ణారావు, ఖాసీం, అంతోటి శ్రీనివాస్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు

ఖమ్మంవ్యవసాయం: విద్యుత్ వినియోగం పెరగడంతో నగరంలోని టౌన్-4 సెక్షన్ పరిధిలో పలు ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచారు. 100 కేవీ సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయిని 160 కేవీ సామర్థ్యానికి పెంచి ఏర్పాటు చేశారు. అబ్దుల్ కలాం రోడ్ నంబర్-2, సీతారాంనగర్ రోడ్ నంబర్ -13, మజీద్ సెంటర్(గుర్రాల బొమ్మ), పోలియో హోం డీటీఆర్, శ్రీరాంనగర్ రోడ్ నంబర్ -6లలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచడంతో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించబడ్డాయని ఇన్‌చార్జ్ సెక్షన్ ఏఈ ఎండీ ఖదీర్ తెలిపారు.

### అయ్యప్ప సేవా సమితి రాష్ట్ర కార్యవర్గానికి సన్మానం


పుల్లంరాజును సన్మానిస్తున్న దృశ్యం

ఖమ్మంఅర్బన్: తమిళనాడులో నిర్వహించిన అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సమావేశంలో ఖమ్మానికి చెందిన తెలంగాణ అయ్యప్పసేవా సమితి కార్యవర్గాన్ని సంస్థ జాతీయ అధ్యక్షుడు కె. అయ్యప్పదాస్ సన్మానించారు. సంస్థ రాష్ట్ర కార్యదర్శి టీ.వీ.పుల్లంరాజుతో పాటు అధ్యక్షుడు బేతి తిరుమల్‌రావు ఆదివారం సమావేశంలో పాల్గొనగా.. ఏటా వారు అయ్య ప్ప మాలధారులకు అందిస్తున్న సేవలకు గాను అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించారు. అనంతరం పుల్లంరాజు మాట్లాడుతూ.. శబరిమల వచ్చే భక్తుల సంఖ్యపై పరిమితి విధించకుండా దర్శనానికి అవకాశం కల్పించాలని కోరారు.

## నగరంలో సినిమాలు

| | |
|---|---|
| తిరుమల | లవ్ మీ |
| వినోద | గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి |
| సాయిరాం | హిట్ లిస్ట్ |
| ఆదిత్య | గమ్ గమ్ గణేశా |
| శ్రీనివాస | బాజే వాయు వేగం |

- ఖమ్మంగాంధీచౌక్

# పిండిప్రోలులో బోనాల పండుగ


మొక్కులు చెల్లించేందుకు వస్తున్న భక్తులు

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలులో యాదవులు ఆదివారం గంగమ్మతల్లి బోనాల పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని యాదువులంతా ప్రత్యేక బోనాలతో మేళతాళాలు, డప్పు నృత్యాలతో బయలుదేరి వర్షం చినుకలలోనే గంగమ్మతల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలోని తిరుమలాయపాలెంలో కూడా మడేలయ్యకు బోనాలు సమర్పించారు. ఈ ఉత్సవాలతో ఆయా గ్రామాలలో ప్రత్యేక సందడి నెలకొంది.

# ఆదర్శప్రాయుడు 'పర్సా'..

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ సాయుధపోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే , సీపీఎం రాష్ట్ర సీనియర్ నాయకుడు పర్సా సత్యనారాయణ అందరికీ ఆదర్శప్రాయుడని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. ఆదివారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో నిర్వహించిన పర్సా సత్యనారాయణ శత జయంతి ఉత్సవ సభలో నివాళులర్పించాక మాట్లాడారు. సీఐటీయూ ప్రారంభం నుంచి నేటి వరకు అన్ని దశల్లో మార్గదర్శకత్వం వహించారని, ఆదర్శవంతమైన జీవితం గడిపారన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సింగరేణి కాలరీస్‌లో సంఘం స్థాపించి పార్టీ ఎదుగుదలకు, సంఘం ఎదుగుదలకు పర్సా ఎంతో కృషి చేసి ఉద్యమాన్ని నిర్మించారని గుర్తు చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యుడు మాచర్ల భారతి,


నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వై.విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, పిన్నింటి రమ్య, ఆర్.ప్రకాష్, బండారు రమేష్, డాక్టర్ భారవి, నాయకులు తుశాకుల లింగయ్య, చింతల రమేష్, కూరపాటి శ్రీను, వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# • చింత చిగురుకు భలే గిరాకీ

సీజన్‌లో వచ్చే చింత చిగురుకు పల్లె, పట్టణవాసుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు నగరంలోని పలు పాత మున్సిపాలిటీ, కోర్టు, కాల్వొడ్డు తదితర ప్రాంతాల్లో చింతచిగురు విక్రయిస్తుండగా.. నగరవాసులు కొనుగోళ్ల వైపు ఆసక్తి కనబర్చారు. చిగురు ఉన్న దానిని బట్టి కిలో ధర రూ.400 నుంచి రూ.500 వరకు విక్రయిస్తున్నారు.

– ఖమ్మం సహకారనగర్/నేలకొండపల్లి


విక్రయానికి సిద్ధంగా ఉన్న చింత చిగురు


నేలకొండపల్లిలో చిగురు కోస్తున్న మహిళలు

## మజ్జిగ పంపిణీ..


మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్రప్రసాద్ ఆధ్వర్యాన 26వ డివిజన్ రిక్కాబజార్‌లో ఆదివారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సూరి విష్ణు, గుర్రాల నాగేందర్, ఈగల రాజు, పసుమర్తి సంతోష్, చౌడవరపు కిషోర్, శ్రీనివాసగుప్తా, ఆకుల కిరణ్, పాపనినాగ, గడ్డం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాదికి నివాళి..

ఖమ్మం లీగల్: ప్రముఖ సీనియర్ న్యాయవాది, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) సీనియర్ నాయకుడు కొండపల్లి ఉత్తమ్‌కుమార్ తృతీయ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్, తెలంగాణ ఐలు రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ, ఐలు కేంద్ర కమిటీ సభ్యుడు ఏడునుతల శ్రీనివాసరావు, ఐలు రాష్ట్ర కార్యదర్శి మందడపు శ్రీనివాసరావు, ఐలు ఖమ్మం జిల్లా నాయకులు జక్కంపూడి నాగేశ్వరరావు, నల్లమల చైతన్య, తన్నీరు పాపయ్య, చింతనిప్పు వెంకట్, మీసాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీకి పలువురి పరామర్శ

కూసుమంచి: మండలంలోని పోచారానికి చెందిన మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ నాయకుడు రామసహాయం వెంకటరెడ్డి తల్లి రామసహాయం పద్మ(101) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందారు. ఈమేరకు ఆమె మృతదేహం వద్ద ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, నాయకులు రాయల నాగేశ్వరరావు, జూకూరి గోపాలరావు, జొన్నలగడ్డ రవికుమార్ తదితరులు ఆదివారం నివాళులర్పించారు. అలాగే, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఫోన్‌లో వెంకటరెడ్డిని పరామర్శించారు.

# 'ఉపాధి'లో రూ.83 వేలు రికవరీకి ఆదేశాలు

నేలకొండపల్లి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో జరిగిన తప్పులకు సంబంధించిన రూ.83,357లను రికవరీ చేయాలని డీఆర్‌డీఓ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శిరీష ఆదేశాలు జారీ చేశారు. మండల కేంద్రంలోని ఈజీఎస్ కార్యాలయం ఆవరణలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న 15వ విడత సామాజిక తనిఖీ గ్రామసభలో 32 గ్రామపంచాయతీలో గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు చేపట్టిన ఈజీఎస్ పనులపై ఆడిట్‌ను నిర్వహించారు. ఈమేరకు మస్టర్లలో తప్పులు ఉండడంతో రూ.43 వేలు జరిమానా విధించారు. అదే విధంగా రూ.40,357లను ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల నుంచి రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ.. మండలంలోని ఉపాధి పథకంలో 956 పనులకు సంబంధించి రూ.7.62 కోట్లు, పంచాయతీరాజ్ ద్వారా


గ్రామ సభలో వివరాలు ఆరా తీస్తున్న శిరీష

160 పనులకు సంబంధించి రూ.5.67 కోట్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ గ్రామ సభలో ఏపీడీ శ్రీదేవి, ఎంపీడీఓ ఎం.యర్రయ్య, ఈజీఎస్ ఏపీఓ ఆర్.సునీత, ఈసీ శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ప్రాంతాలకు సమన్యాయం జరగాలి

కామేపల్లి: జిల్లాలో అన్ని ప్రాంతాలకు అభివృద్ధిలో సమన్యాయం జరగాలని టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు కోరారు. ఆదివారం కామేపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. జూలూరుపాడు నుంచి తిరుమలాయపాలెం మండలం వరకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు రాకుండా జూలూరుపాడు నుంచి తిమ్మారావుపేట వరకు లింక్ కాలువ తవ్వి నీళ్లను సాగర్ కాల్వలోకి మళ్లించుటకు పెద్ద కుట్ర జరుగుతుందన్నారు. ఇలా జరిగితే కామేపల్లి, కారేపల్లి, గార్ల, డోర్నకల్, రఘునాథపాలెం, తిరుమలాయపాలెం ప్రాంత రైతులు, ప్రజలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా తిరుమలాయపాలెంకు ప్రాజెక్టు కాల్వ నిర్మాణం జరిగేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు.

## ఫొటోస్టోరీ

# ఆకట్టుకుంటున్న ఎగ్జిబిషన్

ఖమ్మంలోని బోనకల్ రోడ్డు అధూరి గోపిరెడ్డి మైదానంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను చిన్నాపెద్దలను అలరిస్తోంది. జాయింట్ వీల్, కొలంబస్, డ్రాగన్ ట్రైన్, బ్రేక్ డ్యాన్స్ బేబీ ట్రైన్, స్కార్పియో బౌన్సర్, వాటర్ బోట్ తదితర 30 రకాలకు పైగా అమ్యూజ్‌మెంట్ రైడ్‌లు, 30 రకాల ఫుడ్ కోర్టులే కాక 150కి పైగా షాపింగ్ స్టాళ్లు ఏర్పాటు చేశారు. రెడ్‌పోర్ట్‌ను పోలిన ముఖద్వారం, ఆవరణలో తాజ్‌మహల్ రూపం ఉండగా.. చిన్నారులు మొదలు పెద్దల వరకు సాయంకాలం సంతోషంగా గడపుతున్నారు.

– ఖమ్మం మయూరిసెంటర్ / స్టాఫ్ ఫొటోగ్రాఫర్


ఎగ్జిబిషన్ ఆవరణలో తాజ్‌మహల్ సెట్టింగ్


బోటింగ్ చేస్తున్న చిన్నారులు


గేమ్ స్టాల్‌లో చిన్నారుల కేరింతలు